

# రామచంద్రపురం పాఠశాలో

## స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం, రామచంద్రపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినో త్సవం జరుపుకున్నారు. అందులో భాగంగా డిఈఓగ శ్రి సనాది మను చరణ్.ఎంఈఓగా మహమ్మద్ ఆసిన్. హెచ్ఎంగా మేకల దుర్గావర్షిని. ఉపా ధ్యాయలుగా కే వర్షిని. బి చరణ్ రోషి, డి ప్రవస్తి.కె వరుణ్ తేజ్. రోషన్. ఎన్ హర్షవర్ధన్.పాఠశాల అటెండర్ ఆంజనేయులు. డివో అసిస్టెంట్గా కే హర్షవర్ధన్.ఎంఈఓ అసిస్టెంట్గా యుగంధర్లో పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ ఇర్రి వెంకటరెడ్డి హాజరై మాట్లా డుతూ చదువుకునే వయసులోనే విద్యార్థిని విద్యార్థులు మంచి అలవా టు నేర్చుకోవాలని అన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం బాలకిషన్ రావు. సిఆర్పి కరుణాకర్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సద్గుణ చారి. కే ఐలయ్య గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన నూకల బాల్రెడ్డి..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ కూతురు అన్నప్రాసన( 21 వ రోజు) సందర్భంగా చిన్నారిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మండల నాయకులతో కలిసి ఆశీర్వదించారు. ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వందేళ్లు ఆ దేవుడి కృపతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్ ,నీల రమేష్, కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,అఖిల్ మాల, చెవుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీరప్ప కామరతి ప్రత్యేక పూజలు

## చేసిన నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామంలో ఘనంగా జరుగుతున్న బీరప్ప కమ్మరతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బీరప్ప ఆలయాన్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు కండువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు.లఈ సందర్భంగా బీరప్ప ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలనికోరారు.ఈ సందర్భంగా స్వామివారికి కానుక అందజేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్, కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మ్యకల రమేష్, కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..

### నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ ఇక కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల దూరదృష్టి లేని కారణంగా ఈరోజు పంటలకు నీళ్లు ఇవ్వలేని అసమర్థ పాలన అందిస్తున్నారని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని ఎద్దేవా చేశారు ఈరోజు ఇక కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతులను ఏడిపించే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు ఇప్పటికైనా ఒక రాష్ట్ర ప్రభుత్వం ఎండిపోయిన పంటలను గుర్తించి యుద్ధ ప్రతిపదికన గుర్తించి ఒక ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున రైతాంగంతో కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవరయి ఎల్లయ్య, మైపాల్ నవీన్ బిజెపి సీనియర్ కూరెళ్ళ వెంకట్ రెడ్డి పెండెం నాగేష్ దొంతుల చంద్రమౌళి గణేష్ రాంబాబు శ్రీనివాస్ నరేష్ కేశయ్య తదితరులు పాల్గొన్నారు.